సిగలో పువ్వు

సత్యం మందపాటి

★'నేను చెబితే నువ్వు వినవు—నీకు తెలీదు. ఎలారా నీతో' అన్నాడు విసుగ్గా నగేష్.

'ఏం—నీభావాలు నీవి—నాభావాలు నావి —ఏంత పరిస్థితులు ఎంకరేజ్ చేసినా—ధృడ నిశ్చయం —నీమీద నీకు నమ్మకం వుంటే అటువంటి బలహీనతలు దగ్గరకే రావంటాను—' రెట్టిస్తూ అన్నాడు రామకృష్ణ — విల్స్‌ఫిల్టర్‌కింగ్ సిగరెట్టు పొగ గట్టిగా పీల్చి, పొగ బయటికి వదలి.

నరసింహం యిద్దరివేపూ ఆసక్తిగా చూశాడు.

రంగనాధం మిత్రబృందం వాదోపవాదాలు వింటూనే, ఎదురుగా సముద్రంలో నెమ్మదిగా కదులుతున్న ఓడలను దీక్షగా చూస్తున్నాడు.

'సరే! నేనొకటి చెబుతాను విను—మన ఎదురుగుండా ఏమున్నది.' అడిగాడు నగేష్.

రామకృష్ణ నవ్వాడు. జవాబు చెప్పలేదు.

నరసింహం అన్నాడు 'ఉవ్వెత్తుగా ఎగిరెగిరి పడుతున్న సముద్రం. ఈ విశాఖపట్టణం రోడ్లను కోసివేస్తున్న ఉధృతమైన బంగాళాఖాతం—అందమైన కన్నెపిల్ల యవ్వనంలా బుసలు కొడుతున్న...'

నగేష్ మధ్యలోనే అందుకున్నాడు 'ఏడ్చావులే—నీ పైత్యం కొంచెంసేపు అపు—ఆఁ! నరసింహంగాడు అన్నట్టు సముద్రం కన్నెపిల్ల యవ్వనంలా—కాదు—కన్నెపిల్లల యవ్వనం సముద్రంలా బుసలు కొడుతున్నది—అంతే కాదు. వయసు—ఏది—మనవంటివాళ్ల వయసు అన్నది వుందే అది కూడా ఈ విశాఖపట్టణంలోని సముద్రంలా ఉవ్వెత్తుగా ఎగిరెగిరి పడుతున్నది. అప్పుడు మనిషిలోని బలహీనతలు, ఉధృతంగా బంగాళా ఖాతంలాగా—మనిషిని అతనిలో వున్న క్యారెక్టర్ని ముంచి వేస్తాయి—అర్థమయిందా—అందుకని...'

ఇసుకలో పడుకుని ఆకాశంవంక చూస్తూ తీరిగ్గా వీరిమాటలు వింటున్న బాబూరావ్ కుతూహలంగా లేచి కూర్చున్నారు.

రామకృష్ణ అన్నాడు. 'నువ్వు చెప్పేది బలహీనుల సంగతి. ఏమాత్రం విల్‌పవర్ వున్నా ఎవడూ లొంగిపోడు, రామకృష్ణ పరమహంస ఏం చేశాడు...'

'ఆయన సంగతి ఎత్తకు— ఆయన వాటికి అతీతుడు కనుకనే గొప్పవాడయాడు—' నగేష్ అందుకున్నాడు.

మళ్ళీ ఏదో అనబోతున్న రామకృష్ణ భుజంమీద చేయివేశాడు బాబూరావ్.

'నేనో కథ చెబుతాను — వింటావా!' అన్నాడు.

'ఏం గురూ! ఇంకెవరూ దొరకలేదా మేం తప్ప—' నవ్వాడు నరసింహం.

'పత్రికలకు రాసుకుంటున్నావ్ చాల్లే—మమ్మల్ని వదిలేయి!' అన్నాడు రంగనాధం.

'మీ రిద్దరూ నోరుమూసుకోండి మరి—నగేష్, రామకృష్ణలు చర్చించే విషయం మీదే ఓ కథ చెబుతాను. అంటే—సెక్స్ గురించే నన్నమాట— చెప్పనా?'

ఒకేసారి అందరూ అన్నారు. 'చెప్పు మరి!' అని.

బాబూరావ్ నవ్వాడు — 'కథ సెక్స్ గురించి — అంతేకాని యిది సెక్స్ కథ కాదు— మీరు వాదనలు కూడా ఆపి సెక్స్ అనగానే యింత ఆసక్తి కనపరుస్తున్నారంటే — నేను చాల సభ్యంగా ఈ కథ చెప్పటం మంచిది—'

'ఉపోద్ఘాతం ఆపి — కథ చెప్పవోయ్ అవతారం'— అన్నాడు నగేష్.

సిగలో పువ్వు

'అవును— ఈ కథలో హీరో పేరు అవతారం అనే అందాం. అవతారం చాల మంచి కుర్రాడు. బుద్ధిమంతుడు. 'మంచి బాలుడు రాము'కు వుండవలసిన లక్షణాలన్నీ వున్నవాడు. వాళ్ళ వూరి పేరు సంత రావూరో, తక్కెళ్ళపాడో కాని చాల చిన్న పల్లెటూరు. రోజూ చద్దిఅన్నం తిని పక్క వూరికి నడిచి వెళ్ళి చదువుకునేవాడు. ముఖ్యంగా తల్లి చాటు బిడ్డ. అతని తమ్ముడు పుట్టగానే వాళ్ళ నాన్న పోవటం వల్లా, యితన్ని చాలా ప్రేమగా, అతి గారాబంగా, అమ్మకూచిలా తయారుచేసింది వాళ్ళమ్మ. పదహారేళ్ళ వయసు వచ్చి, స్కూలు చదువు పూర్తి చేసిన తర్వాతగూడా వాళ్ళమ్మ కొంగు వదిలేవాడు కాదు. మాతృప్రేమలోని రుచులు మరిగిన మనిషి. పల్లెటూరు వదిలి, ఈ విశాఖపట్నంలో కాలేజీలో చేరటానికి బయల్దేరేముందు వాళ్ళమ్మని కావలించుకుని ఏడ్చిన చంటి పిల్లాడువాడు. కాలేజీలో చేరిన మరిరోజుల్లోనే వాళ్ళమ్మమీద బెంగతో జ్వరపడిన కుర్రవాగన్న. వాళ్ళమ్మ అనుక్షణం కళ్ళముందు కదలాడుతున్నదని కళ్ళల్లో నీళ్ళు పెట్టుకుని, మిగతా స్నేహితులముందు చులకన అయిపోయిన పిచ్చిసన్నాసి. ఇవి అవతారం లక్షణాలు—'

'నీ కథ అంతా అవతారం అవతార విశేషాలేనా ...అసలు విషయం ఏమున్నా చెబుతావా !' రామకృష్ణ అన్నాడు.

'సెక్సుకథ-స్ట్రిప్‌టీజ్ లాంటిది—ఒక్కసారి అంతా చెప్పేస్తే మజా ఉండదు. మెల్లమెల్లగా, అంచలంచలుగా...' నగేష్ అన్నాడు.

'కాని నువ్వు ఒక్కసారిగా — వెంటనే నోరు మూసుకుంటే—మేం కథ వింటాం—' నరసింహం మందలించాడు.

రంగనాథం నవ్వాడు

'సైలెన్స్ ప్లీజ్—ఆం! ఎందాకా వచ్చాం—అవతారం హాస్టల్లో రూమ్ దొరకక—సోల్జర్ పేటలో ఒకరూమ్ తీసుకున్నాడు. అంటే అతని సీనియర్ భద్రం తీసుకున్న రూమ్‌లో రెండో మనిషిగా చేరాడు. భద్రం అన్ని పెద్ద సిటీలు తిరిగినమనిషి. బొంబాయిలో చర్చి గేటు స్టేషన్‌నుంచి దాదర్‌వరకు ఏమేం స్టేషన్లు వున్నవో, మద్రాస్‌లో మౌంట్ రోడ్డు పొడుగు ఎంతో, కలకత్తాలో కాళికా దేవాలయంకన్నా కేబరేలకే జనం ఎందుకు ఎక్కువగా వెడతారో, మొదలైన ప్రపంచ జ్ఞానం తెలిసినవాడు.

'అవతారం తన చదువేదో తను చూసుకునేవాడు. క్లాసు పరీక్షల్లో ఫస్టు మార్కులు తెచ్చుకునేవాడు బుద్ధిమంతుడైన విద్యార్థి అనిపించుకున్నాడు. కాని భద్రం—అవతారాన్ని చూసి 'వట్టి మట్టిగాడు' అనేవాడు.

అవతారం కూడా భద్రం దగ్గరవున్న పుస్తకాలు, వాటిలోని బొమ్మలు చూసి సిగ్గుపడేవాడు. భుజంమీదవున్న తువ్వాలును నిండుగా కప్పుకొనేవాడు. భద్రం నవ్వి అలా ఫోటోలు తీసేవాళ్ళకీ, తీయించుకున్న వాళ్ళకీ లేని సిగ్గు నీకేమిటోయ్ అవధానీ—యిది చదివిచూడు అని యింకో పుస్తకం అందించాడు— అవతారం ఆ పుస్తకం అందుకో లేదు. కాని భద్రమే చదివి విని పించాడు, అవతారానికి కంపరమెత్తింది. 'ఈ పుస్తకాలు బజార్లోనే అమ్ముతారా!' అని అడిగాడు.

'అవును! పబ్లిక్ బజార్లో— షాపుల్లో— అందరికీ కనబడేటట్లు వేలాడదీసి మరీ అమ్ముతారు' అన్నాడు భద్రం.

'మరి జనం ఎట్లా వూరుకుంటున్నారు— ఈ చెత్తను వూడిచి అవతల పారెయ్యకూడదూ!' నిజంగా ఆశ్చర్యపోయాడు అవతారం.

నవ్వాడు భద్రం 'జనం వూడిచి అవతల పారేసేంత పని చేయరు. వాళ్ళకి అవి కావాలి— అందుకే అటువంటి పుస్తకాలు ప్రచురిస్తారు!'

'మరి ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు? ఈ సభ్య ప్రపంచంలో ఆడా—మగా, పిల్లా—పీచూ తిరిగేచోట— ఈ పుస్తకాల్ని అమ్ముతున్నందుకూ, అసహ్యమైన చెత్తంతా రాసి, నిర్మల వాతావరణాన్ని కలుషితం చేస్తున్నందుకూ, అటువంటి పుస్తకాలను ఎందుకు నిషేధించదూ?' అవతారం కొంచెం ఆవేశంగా అన్నాడు

'ప్రభుత్వానికి అదేపనా—ఇంతకన్నా పెద్ద పెద్ద విషయాలే తేలటంలేదు. ఇదో లెఖ్ఖా? నీకింకా ఏం తెలీదు అవతారం—నువ్వు పల్లెటూరి మొద్దువి. నాతో రా— నీకు అన్నీ చూపిస్తాను — ప్రభుత్వం యింకా ఏవేవి నిషేధించాలో, అసహ్యమైన చెత్త అన్నావే—దాంట్లో ఆనందం పొందేవాళ్ళు ఎంతమందో అన్నీ చూపిస్తాను!' అన్నాడు భద్రం.

'ఛీ! నాతో అటువంటివి చెప్పకు— నాకు అసహ్యం వేస్తుంది' అన్నాడు అవతారం.

కాని అతనిలో ఏదో కుతూహలం కలి



గింది. ఆకనాళ్ళు సిగ్గు లేకుండా అలా ఫోటోలు తీయించుకోటానికి ఎలా యిష్ట పడతారు అని సందేహమే కాకుండా ఆశ్చర్యం కూడా కలిగింది. రోడ్డు మీద శరీరం కనపడేటట్లు ఆడవాళ్ళ 'వేషం' వేసుకుని వెడుతుంటే నే. మొదట్లో బిత్తర పోయేవాడు. నిండా దుస్తులు కప్పుకున్న వాళ్ళమ్మ గుర్తుకు వచ్చేది. అమ్మ గుర్తుకు రాగనే మనస్సంతా హాయిగా, నిర్మలంగా వుండేది కాని యింతలో వీపు అంతా కనపడే జాకెట్టు వేసుకుని స్కూటర్ మీద మగాడ్ని కావలించుకుని వెడతున్న అమ్మాయిని చూడగానే— మన సులో అదోలా అనిపించేది. ఎలా అందరికీ శరీరం చూపించటంలో వాళ్ళ వుద్దేశ్య మేమిటి ? వాళ్ళకి సిగ్గు వుండదా ? అనుకునేవాడు.' బాబూరావ్ మాటలకు అడ్డొస్తూ అన్నాడు నరసింహం.

'యిందాక నువ్వన్నావే—నిజంగా పిచ్చి సన్నాసే మీ అవతారం—లేకపోతే—అటువంటి ఫోటోలు, స్కూటర్ మీద ఆడపిల్లల్ని చూస్తే అలాంటి వలిముడిముద్ద భావాలు రావటమేమిటి ?'

'వాడిని చెప్పనీరా—మధ్యలో నువ్వేమిటి? బార్ ముందర ఎదురుపడే మా ·బాబాయి లాగా!' రామకృష్ణ విసుక్కున్నాడు.

రంగనాథం వేరుశనగపప్పు పొట్లాలు కొని అందరికీ తలా ఒకటి యిచ్చాడు.

బాబూరావ్ కథ చెప్పటం సాగించాడు. 'అవతారం ఎప్పుడూ సతీ అనసూయ, హనుమాన్ పాతాళ విజయం లాంటి సినిమాలే చూసేవాడు. భక్తప్రహ్లాదకి వెడదామని బయల్దేరిన సందర్భంలో— భద్రం, అవతారాన్ని నానాచివాట్లూ పెట్టాడు. దానిబదులు శివలీలలు సినిమా చూడమన్నాడు. బొందితో కైలాసానికి వెళ్ళటానికి నలభై పైసలు పెట్టి ఆ సినిమా చూడమన్నాడు. అంతేకాదు నీ అంత చవలాయే ఈ భూప్రపంచంలో ఉండడన్నాడు. భూప్రపంచం అంటూనే గుర్తుకు వచ్చింది కాబోలు - భూలోక అందగత్తెలు అనే యింగ్లీషు సినిమా వచ్చింది రమ్మని లాక్కెళ్ళాడు.

'నాకు యింగ్లీషు సినిమాలు అర్థం కావు' అన్నాడు అవతారం.

'అర్థం అవటానికేం ఉండదు దాంట్లో

స్వసుఖానికి అలవాటుపడి మగసిరి కోల్పోయిన వారికి గమనిక!

నగం మనిషిగా ఎందుకు బ్రతకాలి?

నవయువకులారా

యౌవ్వనంలో ప్రవేశించకనుందే శక్తిని కోల్పోయి, దాంపత్యజీవితంలో అడుగిడి, సుఖంపొందలేక బాధపడ, చున్నారా? చిన్నప్రాయంలోనే చెడుసావాసాలు చేసి, తెలిసో, తెలియకో, అలవాటు చేసుకొన్న దురలవాటులే ఇందుకు కారణం. శరీరం శక్తిహీనమై, నరాలపటుత్వం తగ్గి, తవ. బలహీనతలు. తల్లిదండ్రులతోను, స్నేహి తులతోనో చెప్పుకోనొటుక. సంకోచిస్తారు. వివాహానికి ముందు వివాహమైన తర్వాత కష్టపడతార. ఇట్టివారు భయపడ నవసరంలేదు. "మా పంచలోహ భస్మం" వుపయోగించండి శరీరంలోని నిస్సత్తువను దూరంచేసి, నరాల పటుత్వం ధాతుపుష్టి కలిగించి, దాంపత్యజీవితంలో హాయిని చేకూర్చగలదు. మీ దాంపత్య జీవితం సుఖమయం కావడానికి ఉత్తమ ఔషధం 'పంచలోహ భస్మం' తపాలా ఖర్చులు, ఉచితం పత్యం లేదు. ముందు ఉపయోగించునప్పుడే దాని గుణము తెలియును. ఆర్డరు పంపినదే ఉత్తరాలకు జవాబు ఇవ్వబడును. పురుషత్వం లోపించనివారికి (రహస్య వ్యాధి ఒక నెల చికిత్సకు స్పెషల్ 35/— రూ. వి.పి.పి. ద్వారా పంపబడును.

తయారుచేయువారు :

శరవణ మెడికల్ హాల్ (WPK)

శివదాపురం, ఎస్ ఒ., సేలం జిల్లా, తమిళనాడు.

ప్రముఖ సినీ నటులు శ్రీకృష్ణ, శ్రీమతి విజయ నిర్మల గార్లచే

ప్రారంభోత్సవం చేయబడిన

శ్రీ కృష్ణాషోరూమ్

వస్త్రలత ఎదురుగా స్టేట్ బ్యాంక్ ప్రక్కన, విజయవాడ-1

మఫత్‌లాల్ గ్రూప్, గ్వాలియర్, బాంబేడైయింగ్ వస్త్రములు మిల్లు ధరలకు లభించును

మేనేజింగ్ పార్ట్నర్; K.R. మోహన్ రావు

విజయవాడ వారినే గాక యితర గ్రామస్తులను కూడా అద్భుతంగా ఆకర్షిస్తోంది. నూతన యాజమాన్యముతో తిరిగి ప్రారంభించిన తర్వాత మొదటి సంక్రాంతి పండుగ సందర్భంగా తక్కువ ధరలకు సప్లయి చేయు ఉద్దేశ్యంతో సరిక్రొత్త వస్త్రములు బొంబాయి మిల్లుల నుంచి డైరెక్టుగా తెప్పించినాము.

మీకు కావలసిన అన్ని ఆధునిక వస్త్రములకు. మా షో రూముకు దయచేయ కోరుచున్నాము.

బాగు చేయించిన నాణ్యమైన పాత బియ్యము

అతి స్వల్ప చార్జీలతో, హోం డెలివరీ సౌకర్యముతో లభించును.

శ్రీ విజయభాస్కర రైస్ కంపెనీ, ఫోన్ నం: 73831

రాంగోపాల్ వీధి : : విజయవాడ-1

—అంతా చూసి తరించ వలసినవే!' అన్నాడు భద్రం.

సినిమాలో దేశదేశాల అమ్మాయిలూ బట్టలు విప్పుకుని 'డాన్స్' చేస్తుంటే—'ఛీ' అనుకున్నాడు కానీ మనసులో ఒక విధమైన చలనం కలిగింది. ఒకసారి అనుకోకుండా విజిల్‌కూడా వేశాడు. భద్రం వింతగా చూశాడు అవతారాన్ని. అంతేకాదు అవతారాన్ని దాదాపు అటువంటిదే యింకొక తెలుగు సినిమాకు కూడా రెండవ ఆటకు తీసుకు వెళ్ళాడు.

ఆరోజు రాత్రి అడిగాడు అవతారం భద్రాన్ని.

'ఎందుకు అలా డాన్స్ చేస్తారు వాళ్ళు!' అని—

భద్రం చెప్పాడు. 'మనలాటివాళ్ళని ఆనందపరచటానికి!'

'ఏమిటో ఆనందం!' పైకి అన్నాడు కాని, యిందాక సినిమాలో ఏదో ఆనందం తనకూ కలిగినట్లే ఫీలయ్యాడు.

'మరి వాళ్ళకు సిగ్గు వుండదూ!' అమాయకంగా అడిగాడు.

'సిగ్గెందుకు —డబ్బులిస్తారుగా వాళ్ళకి అలా చేసినందుకు!'

'డబ్బు కోసమని అలా చేస్తారా?'

'ఏమున్నదీ అందులో — కాసేపు అలా చేయటమేగా!' భద్రం చెప్పింది. ఎందుకో నచ్చలేదు అవతారానికి.

అదే అన్నాడు.

భద్రం అన్నాడు 'సినిమాలో చేయటానికి ఏముందిరా నాగన్నా—ఎవరో నలుగు రైదుగురు వుంటారేమో అక్కడ. అసలు పారిస్, న్యూయార్క్, టోక్యో—అంతెందుకోయ్, బెంగుళూరు, బొంబాయి, కలకత్తాలలో లేవూ కాబరేలూ, స్ట్రిప్ టీజ్‌లూ...'

అర్థం కానట్టు చూశాడు అవతారం.

'కాబరే అంటే ఒకవిధమైన డాన్స్ — ఆ డాన్స్ చేస్తూనే స్ట్రిప్ చేస్తారు. అంటే శరీరం మీద వున్న ఒక్కొక్క వస్త్రాన్నీ వదిలేస్తారు. దాన్నే స్ట్రిప్ టీజ్ అంటారు. ఈ డాన్స్‌లు నేను చాల చూశాను. ఎంత బాగుంటాయో తెలుసా— ఈ డాన్స్ చివరలో ...' అంటూ చాలా చాలా చెప్పాడు భద్రం.

అవతారం కుతూహలంగా అన్నీ విన్నాడు. 'నిజమేనా!' అన్నాడు చివరికి.

సిగలో పువ్వు

'భలేవాడివే — ఎప్పుడయినా సిటీలకి వెడితే చూడు—నీకే తెలుస్తుంది!'—

'మరి యిటువంటి డాన్స్‌ల్ని ప్రభుత్వం ఎందుకు నిషేధించటం లేదు — పబ్లిక్ న్యూసెన్స్ కదా — పిల్లలూ, పెద్దలూ అందరూ చెడిపోతారుకదూ యిటువంటివి చూసి...'

'ఓరి బుల్లెబ్బాయి—నీకిందాకే చెప్పాను కదా దానికి జవాబు — అసలు చెడిపోవటం అంటే ఏమిటి?' సూటిగా అడిగాడు భద్రం.

అవతారం మాట్లాడలేదు. అతనికేమీ అర్థం కాలేదు కూడా — కారణం అతని వయసేనేమో.

'చెడూలేదు — మంచీలేదూ —మనిషికి కావలసింది సుఖం. అంతే!' అన్నాడు భద్రం.

అవతారం ఆ రాత్రి అంతా ఆలోచనలతోనే గడిపాడు. కాసేపు అతనికి సినిమాలోని సీన్లు గుర్తుకు వచ్చాయి, కాసేపు—ప్రజలూ — ప్రభుత్వం యిటువంటి వాటిని ఎందుకు నిరోధించటం లేదు అని అనుకున్నాడు. కారణాలు మాత్రం అంతు బట్టలేదు. భారతదేశ చరిత్ర సంస్కృతి తెలిసినవాడు కనుక, భారత స్త్రీ పవిత్రతను అర్థం చేసుకున్నవాడు కనుక యిలా విదేశ స్త్రీలతోపాటు మన దేశంలోని స్త్రీలు కూడా-డబ్బు కోసం కేవలం డబ్బుకోసం—మానాభిమానాలు విడిచి, దేశ సంస్కృతిని మరచి — భారత స్త్రీ ఔన్నత్యాన్ని మరచి యిలా ఎందుకు ప్రవర్తిస్తున్నారా అని కలవరపడ్డాడు. తమ భార్యలు, చెల్లెళ్ళ లాటి - సాటిస్త్రీలను, మాతృత్వానికి చిహ్నమైన స్త్రీలను— యిలాటి వాటికి ప్రోత్సహించి — అందులో ఏదో వెర్రి ఆనందం అనుభవించే ఈ పురుష పుంగవులను ఏమనాలి? తనలో తనే చాల బాధపడ్డాడు. కాని ఆ డాన్సులే, ఆ అవయవ ప్రదర్శనే అతని కళ్ళముందు కదలాడి-అదోవిధమైన పులకరింతను కలుగజేశాయి. నిద్రపోతున్న భద్రం దిండు క్రింద వున్న పుస్తకాన్ని తీసుకుని, అవతారం బొమ్మలు చూస్తూ కూర్చున్నాడు.

మరునాడు ప్రొద్దున భద్రం యింకో కొత్త విషయం చెప్పాడు అవతారానికి.

'ఆడవాళ్ళంటే ఏమిటనుకున్నావ్. సిగలో పువ్వులాటి వాళ్ళు—పువ్వు కళకళలాడుతున్నప్పుడు, నవనవలాడుతున్నప్పుడు జడలో పెట్టుకుంటారు. పువ్వు వాడిపోగానే విసిరి అవతల పారేస్తారు. ఆడవాళ్ళనికూడా అలాగే చేయాలని ఒక పుస్తకంలో చదివాను' యింకా చాలచాలా చెబుతుంటే చాల ఆసక్తిగా విన్నాడు అవతారం. ఒక ప్రక్క ఆశ్చర్యం, ఒకప్రక్క ఆసక్తి, ఒకప్రక్క అదోవిధమైన మధుర భావన. ఒకప్రక్క చెప్పలేని పులకింత— అతనిలో ముందు కలిగిన అసహ్యాన్ని, ఆవేశాన్ని, బాధని ప్రక్కకి నెట్టివేశాయి.

ఆరోజు భద్రానికికూడా చెప్పకుండా మళ్ళీ అదే సినిమాకు వెళ్ళాడు అవతారం.

ఒక్కొక్క దేశంలోని అందగత్తెలూ, తెరమీద నగ్ననృత్యాలు చేస్తుంటే అవతారం హృదయం అదోవిధమైన ఆనందంతో పులకించింది. శరీరం వేడెక్కింది తన భుజం దగ్గర ఏదో మెత్తగా తగిలింది. మెల్లగా ప్రక్కకుచూసి వులిక్కిపడ్డాడు. అదోవిధమైన వణుకు వచ్చింది. తనచేయి ఆమె చేతిలోనుంచి విడిపించుకుందామనుకున్నాడు, కాని, ఆపని చేయలేదు.

ఆమె ఏదో అడిగింది.

'ఊఁ' అన్నాడు మత్తుగా.

సినిమా యింకా పూర్తవలేదు.

ఆమె లేచింది. అవతారం కూడా ఆమెతో లేచాడు, ఆమెతో నడిచాడు. ఆమెతో పాటే ఆ యింట్లో అడుగు పెట్టాడు. ఆమె చూపించిన గదిలోకే

చింతపండు పచ్చడి

కావలసిన వస్తువులు	... కొలతలు (పదిమందికి)
చింతపండు	... 50 గ్రాములు
బెల్లం	... కొద్దిగా
పచ్చిమిరపకాయలు	... 2
మిరపపొడి	... చిటికెడు.
ఉప్పు	... 5 గ్రాములు

పద్ధతి :—

చింతపండు నానబెట్టి పులుసు పిండుకోవాలి. అందులో అన్నీవేసి ఉడికించి, వాడుకోవాలి.

—దూ. రా.

దారి తీశాడు. ఆమె తలుపులు వేసిన తర్వాత కాని ఆమెని పరీక్షగా చూడలేదు. అప్పుడయినా చూశాడు గానీ అదోవిధమైన పరాకుతో చూశాడు. వేడెక్కిన కళ్ళతో చూశాడు ఆమె ఏదో అడిగింది. జేబులోంచి నోట్లు తీసి లెక్కపెట్టి చేతికి అందించాడు. ఆమె నోట్లు అందుకుంది. అతను ఆమె చేతిని అందుకున్నాడు. ఆమె నోట్లను దగ్గరకు తీసుకుంది. అతను ఆమెను దగ్గరకు తీసుకోబోయాడు.

ఇంతలో తలుపు దబదబా చప్పుడయింది—

అవతారం ఆమెను వదిలేశాడు, గాబరాగా ఆమె తలుపు తీసింది—బయట ఉన్న ఆమె ఏడుస్తున్న పసిపిల్లవాడిని ఆమెకు అందించి 'సాయంత్రం నుంచి ఊరికే ఏడుస్తున్నాడు. ఆడించినా ఏడుపు ఆపడు, కొట్టినా ఆపడు, వెధవ పీనుగ! ఆకలి గావును. ఒక్కసారిగా పీక నొక్కితే సరి — గుటుక్కున చస్తాడు — శని విరగడవుతుంది!' అన్నది. అంటూనే — రుసారుసా వెళ్ళిపోయింది.

ఆమె పిల్లవాడివేపు జాలిగా చూసింది. బాధగా చూసింది. వికలమైన మనస్సుతో నిర్లిప్తంగా చూసింది. వాడు గుక్కపట్టి ఏడుస్తున్నాడు — ఆమె మళ్ళీ మళ్ళీ చూసింది. వాడు యింకా ఏడుస్తూనే వున్నాడు.

అవతారం ఆమె కళ్ళల్లో తిరుగుతున్న నీటిని చూశాడు. ఆమె ఆ కన్నీళ్ళు అతని కంట పడకూడదనుకున్నది. కానీ — కన్నీళ్ళకి బొత్తిగా సమయా సమయాలు తెలియవు కాబోలు—ఆమె బుగ్గల మీదుగా ఏకధారగా వర్షించి—పసిపిల్లవాడి తలమీద పడ్డాయి

అవతారం చలించాడు. ఏదో బాధ అనిపించింది.

ఆమె చటుక్కున కన్నీళ్ళు తుడుచుకుంది. 'అరె! ఈ కన్నీళ్ళు యివాళ బయటకు ఎలా వచ్చాయి!' అన్నది అప్రయత్నంగా.

అవతారానికి ఆమె హృదయం ఒక అందని అగాధమంత అనిపించింది.

పసిపిల్లవాడు గుక్కపట్టి ఏడుస్తున్నాడు. ఆమె చటుక్కున, అవతారం ఎదురుగానే జాకెట్టు ముడి విప్పింది. క్షుధవాడికి పాలివ్వ సాగింది.

అవతారం అలే దీక్షగా చూశాడు. కళ్ళు విప్పి మరీ మరీ చూశాడు. కానీ అతనికి సినిమాలో డాన్సులూ, బట్టలు విప్పుకున్న డాన్సర్లూ గుర్తుకు రాలేదు. భద్రం పుస్తకాల్లోని ఆ బొమ్మలూ గుర్తుకు రాలేదు. అసలటువంటి తలపులేవీ రాలేదు.

కానీ వాళ్ళమ్మ గుర్తుకు వచ్చింది. తన తమ్ముడికి పాలిచ్చి, లాలించిన వాళ్ళమ్మ గుర్తుకు వచ్చింది. తన బాల్యం గుర్తుకు వచ్చింది.

ఆమె ముఖంలోకి సూటిగా చూశాడు ఆమె పిల్లవాడి తల నిమురుతూ— ఆ పసి ముఖంలోకే దీక్షగా చూస్తున్నది. పసివాడు ఆత్రంగా, ఆకలిగా పాలు త్రాగుతున్నాడు.

అవతారం కళ్ళల్లో ఎందుకో నీళ్ళు నిలిచినయి. అలాగే నుంచున్నాడు.

ఇందాకటి ఆమె వచ్చి 'యిక చాల్లే వాడినిలా యివ్వు' — అని కసురుకుంటూ పాలు త్రాగే పిల్లవాడిని, బలవంతంగా లాక్కుపోయింది.

ఆమె అవతారం వేపు చూసింది—

అవతారం ఏమీ మాట్లాడలేదు—

ఆమె జాకెట్ ముడి కూడా వేసుకోలేదు—'ఉండి'! అన్నది—

అవతారం ఒకసారి ఆమెవేపు సూటిగా చూశాడు. చటుక్కున వెనుదిరిగాడు. పెద్ద పెద్ద అడుగులు వేసుకుంటూ, ప్రతిమలా నిలబడిన ఆమెను వదలి, వెళ్ళిపోయాడు'. కథ ముగించాడు బాబూరావ్.

నరసింహం, నాగేష్ మాట్లాడలేదు.

రామకృష్ణ సిగరెట్ వెలిగించి 'తర్వాత!' అన్నాడు.

రంగనాథం జవాబు చెప్పాడు. 'తర్వాత— ఆడవాళ్ళు సిగలో పువ్వులు ఏనాటికీ కాదనీ, ఉదాత్తమైన నడవడీ, ఉన్నతమైన వ్యక్తిత్వంతో నవనవలాడే పువ్వులలాంటివనీ, అవి అంత చక్కగా పువ్వున్నప్పుడు మానవుడికి సిగలో అలంకారం లాంటివనీ, కానీ — ఏనాడు ఆ నడవడీ, వ్యక్తిత్వం వాడిపోయి, కుళ్ళి పోవటానికి సిద్ధమవుతాయో— ఆనాడు ఆ కుళ్ళును తీసి అవతల పారవేయాలనీ తెలుసుకున్నాను! — ఆనాటి నుంచీ నిజమైన మానవునిలా బ్రతుకుతున్నాను!' ●